# 'కంపిరోగం'

శ్రీ జె. కోదండరామశాస్త్రి



కలకత్తా ఎక్స్‌ప్రెస్ త్రాచుపామువలె వంకర్లు తిరుగుతూ, వేగంగా పరుగెత్తుతోంది. కిటికీగుండా లోపలకు తరలివచ్చే గాలిదొంతర్లతో బాటు బొగ్గుకణాలు రెండుమూడు నా కండ్లల్లో సూదులువలె గృచ్చుకున్నాయి. భూమీ, వృక్షాలు, నా దృష్టిలో గిరగిరా తి గి పోతోన్నాయి. మూగ భావాలేవేవో హృదయంలో ఆవిర్భవించుతూన్నాయి.

సెకండుక్లాస్ కంపార్టుమెంటు, అందులో అయిదుగురమువున్నాం. రైలు చక్రములధ్వనిమాత్రమే వినిపిస్తోన్నది నా కర్ణములకు. మా వెంకువాళ్లలో [illegible]నైనా ఇంకా బాతాఖానీ మొదలపెట్టలేదేమా అనుకుంటూ దూరంగా, ఒక ఆజానుబాహుడు పక్క చుట్టపైని వ్రాలిపడుకుని యీ చిత్రాన్నంతా చూస్తున్నాడు.

నెల్లూరు స్టేషన్‌లో రైలు ఆగింది. మాపెట్టెలో ఎవరూలేదు, ఎక్కుదామని పాపం ఒక కర్షకుడు వచ్చాడుగాని, వెనకనుంచి పోలీసువాడి 'ఏయ్' అనే సింహనాదాన్నివిని, పక్కవున్న మూడోక్లాసు పెట్టెలోకి పరుగుతీసాడు.

'ఝుయ్' అని చెవుల్లో దమ్మకేక్కలాగుకూని, రైలుకదిలింది. ప్లాట్‌ఫారమ్ మీది చుట్టూ, బీడీ. సిగిరెట్‌వాడి కేకలు కొం[illegible]

‹పాపం' యీ పదాన్ని మూడు తడవలు వుపయోగించి, అమిత బాధ పడుతోన్న ఆ వెంకటేశ్వర్ల యెడల కరుణను వెలిబుచ్చాడు.

అది కంటి జాడ్యచిహ్నమేనని అమె అనంగానే. ఏమి వంక చెప్పనా అని ఆలోచిస్తోన్న వెంకటేశ్వర్లు సంతోషంతో నిజమేనని ఒప్పుకు న్నాడు గాని, ఏదో మందు వుపయోగిస్తానంటూ అమె అందుకునేసరికి తిక మక పడిపోతున్నాడు. అతని గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారం భించినై. ఆమె తీర్మానాన్ని వాళ్ళు ముగ్గురూ బలపరచినతర్వాత యిక తప్పించుకోవడం ఎలాగూ?

‹ఎత్తుకి పై యెత్తువేసింది. బలే ఆవిడ' అని అనుకుంటో చిన్నగా నవ్వుకున్నాను నేను నోటికి జేబుగుడ్డ అడ్డం వుంచుకుని.

ఆమె పెదవులపై చిరునవ్వు తందనాలాడుతోంది.

తోలు సంచీలోనుంచి ఒక చిన్న సీసా తీసుకుని, వెంకటేశ్వర్లు వద్దకు వచ్చింది అమె గాంభీర్యతను నటిస్తో.

ఇంతపని జరుగుతుందనుకోలేదు వెంకటేశ్వర్లు. కాని ఒప్పుకున్న తర్వాత మరి ఏమి చేయడం!

"కండ్లు తెరవండి" అన్నది ఆమె, హృదయంలోనుంచి నవ్వు పొంగి వస్తోన్నప్పటికీ, పైకి గాంభీర్యంగా.

‹ఫరవాలేదు. కొంచెం నీరు కారిపోతుంది' అని. హృదయాన్ని గట్టి పచ్చుకుని ముఖం పైకెత్తి, కండ్లు తెరిచాడు.

"పాపం! ఇందాకటినుంచీ చూస్తోన్నాను ఆ రెప్ప మహావేగంగా అదిరి పోతోంది" అన్నాడు ఆ దేశభక్త మహాశయుడు తనేదో గొప్ప పరోపకారం చేస్తున్నాననే గర్వంతో.

హృదయాల్లోనుంచి వుప్పెనలాగా పొంగి వస్తోన్న నవ్వును నా శక్తినంతా వినియోగించి కంఠంలో ఆపుకుంటోన్నాను. కాని ఎంత ఆపినా పైకి పొంగివస్తోనే వున్నది.

"అది కంటిబాధ కాదు. కామ బాధ" యీమాట నా గొంతువరకూ వచ్చింది. కాని పైకి గుప్పి వెయ్యలేదు.

ఆ సీసాలోని మందు నాలుగు బొట్లు వెంకటేశ్వర్లు ఎడమ నేత్రములో వ్రాలాయి. మంటలు భగభగా మండిపోయినై కాబోలు! ‹అబ్బో!' అంటూ వెంకటేశ్వర్లు ఎగిరి ఒక్కగంతువేసి. మళ్ళీ యథాస్థానములోనే కూలబడి. ఆ ప్రక్కనే కూర్చొన్న పెద్దమనిషిని కౌగలించుకున్నాడు.

"ఫరవాలేదు నాయనా! మంట తగ్గుతుంది. ఓర్చుకోవాలి" అని ఆ పెద్దమినిషి అతని శిరమును నిమురుతో ఆదరిస్తున్నాడు.

ఆమె మెల్లిగా నవ్వుకుంటో యథాస్థానంలో కూర్చున్నది. కాని ఆమెకు నవ్వు ఆగడంలేదు. ఒక్కసారిగా పైకి పెద్దగా నవ్వి, "చిన్న పిల్ల లాగా ఏడుస్తారేమిటండీ?" అన్నది.

"నాయనా! ఎంతో పాపం చేసివుంటేగాని, కండ్ల జాడ్యం సంప్రా ప్తించదు. ఓర్చుకో!—నాయనా—ఇదంతా పూర్వజన్మ ఫలితం—" అని ఆ పెద్దమనిషి ఓదార్చు.

రైలు ఆగింది. "ఒంగోలు, ఒంగోలు" అని ప్లాట్‌ఫారం పైని నిల్చుని స్టేషన్ జమాన్ కేకలు వేస్తున్నాడు.

ఆమె, ఒకచేత్తో తోలుసంచీ, రెండో చేత్తో స్టెతస్కోప్ పట్టుకుని, "కండ్లు నలపకండి. వెళుతోన్నాను. థ్యాంక్స్" అని చిరునవ్వుతో వెంక టేశ్వర్లుతో చెప్పి, ఒంగోలుస్టేషనులోదిగి, వయ్యారంగా నడుస్తోగేటుదాటి వెళ్ళింది.

వెంకటేశ్వర్లు, ఖాళీగావున్న సీట్‌మీద కాళ్ళు పారచాచుకుని పడు కున్నాడు. వెంటనే వాణ్ణి నిద్ర పెద్దమ్మ ఆవహించింది.

బెజవాడలో బండీ ఆగినకుదిలింపుకు వెంకుకి మెలకువవచ్చింది కండ్లు నలుపుకుంటూ లేచికూర్చొని "ఒరేరామూ?" అని బిగ్గరగా అరిచాడు.

"ఏమిట్రా?" అని అంటో దగ్గరకు వెళ్ళా తత్తరపాటుతో.

"నా ఎడమకన్ను కనిపించడంలేదురా" అన్నాడు యేడుపుమొహంతో. కన్నువంక చూచాను. కన్ను కన్నుగానే వుంది. మూసుకుని వుండలేదు. కన్నుమాత్రం కొంచెం ఎఱ్ఱగా వుంది.

"కన్ను కనిపించకపోవడమేమిట్రా? కుడికన్నుమూసి, ఆ ఎడమ కన్నుతోనే చూడు."

"ఏం చూస్తాను నీ తలకాయ్!"

వాడిచెయ్యిపట్టుకుని మెల్లగా ప్లాట్‌ఫారమ్‌మీదకు దింపాను. జట్కా బండీలోనే మొదలెట్టాడు "అరె బాబూ! మన స్నేహితులతోగాని. బంధు వులతోగాని ఎవ్వరితోనూ యీ సమాచారం చెప్పవద్దు. నిన్ను బ్రతిమాలు తూన్నాను. ప్రార్థిస్తోన్నాను. కన్నుపోతే పోయిందిలే........"

"నీ బుద్ధులు చూస్తోంటే, నాకు నవ్వు వస్తోంది. ఒక్కొక్కప్పుడు ఆపుకోలేనంతకోపమూ వస్తోంది. రైలు పెట్టెలో ప్రణయసన్నాహాలు సాగించావేమిట్రా?"

"అంత చక్కని స్త్రీని నా జన్మలో యింతవరకూ చూడలేదురా; ఆమెను చూచినమరుక్షణంలోనే నాహృదయం పరుగెత్తి ఆమె పాదముల చుట్టూ తిరుగుతో కూర్చున్నది."

"ఆమెను నీవు మనసారా ప్రేమిస్తే ప్రేమించవచ్చు నీ హృదయం ఆమెకొఱకు ఆతురతపడివుంటే పడివుండవచ్చు. కాని నీ ప్రవర్తనమాత్రం నాకు చాలా క్రూరంగా కనిపించింది. "ప్రేమ" రైలుపెట్టెలోనూ, సారా కొట్లలోనూ వుపయోగించేటంత తేలికా, హీనమూ కాదురా."

ఆమె సౌందర్యం నా హృదయాన్ని ఒత్తిడిచేసింది".

"ఏమనీ? కన్ను గీటమనా? అయితే, అమెచే నీవు ప్రేమింపబడ డానికి, "కన్నుగీట"మనేదాన్ని ఒక ఆకర్షయంత్రంగా వుపయోగించావన్న మాట!"

"అవును."

కోపంతో, నా శరీరమంటలుపుట్టింది.

"నీ హృదయంలో వున్నది ప్రేమకాదు. అజ్ఞానం, పశుత్వ ముతో నీ హృదయం కరడుకట్టుకుని వుండి జంతువులను కామించ డానికే పనికివస్తావుకాని, మానవకోటికి చెందినస్త్రీని ప్రేమించడానికి నీవు అనర్హుడవి. దానికే ‹ప్రేమ' అని దొంగపేరులు పెట్టుకుని, నీరకం వాళ్ళు మానవకోటిపై వెదజల్లుతోన్నారు. నువ్వు ఆమెపై పశుత్వాన్ని ప్రయోగిం చావు. ఆ అవమానము భరింపలేక, అమె నీకంటిని కాస్తా తోడి ఒదిలింది."

"ఓరే రామూ. నామీద ఇష్టంలేకపోతే, ఏవో నాలుగుతిట్లు తిట్టాలి గాని, ఆ లేడీడాక్టర్ నా కన్ను కాస్తా పోగొడుతుందిట్రా?"

"మరి యేంచేస్తుంది? ఆమెను యేదో కులటనుచూచినట్టుగా చూస్తూ, నీ సౌందర్యానికి దాసోహం కావాలన్నట్లుగా వ్యవహరిస్తే యేంచేస్తుంది?— అందులోనూ వొంటరిగా వెళ్తున్నస్త్రీ."

"అలానా? అలా అని నాకళ్ళు పోగొడుతుందా? యీ దుర్మార్గం చేసి నందుకు యీమె యెవరో తెలుసుకుని కోర్టుకు యీడ్చనూ! చూద్దుగాని" యిలా రోషపడి చెర్రుమన్నాడు: ఆ పోయినకంటితో, అతడు యీనాటికీ లేడీడాక్టరుకోసం తిరుగుతూనే వున్నాడు.